క్లుప్తంగా

గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి.వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55శాతం, ఎస్సీ, ఎస్టీ లు 50శాతం మార్కులు ఉన్నవారు అర్హులని, నెట్, సెట్, పీహెచ్‌డీలతో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 21వ తేదీ వరకు సాయంత్రం 4గంటల లోపు కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు సమర్పించాలని కోరారు. ఖాళీగా కామర్స్ పోస్టుకు దరఖాస్తు చేసిన వారికి ఇంటర్వ్యూ తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట



క్రీడాకారులతో మాట్లాడుతున్న నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మిర్యాలగూడ : గ్రామీణ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాడ్గులపల్లిలో యువసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన పరిశీలించి క్రీడాకారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూనమ్ రవిరెడ్డి, ఏడుకొండలు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పెద్దవూర : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని తెప్పలమడుగు గ్రామానికి చెందిన తరి నాగయ్య కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్ మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తరి పెద్దులు, నాయకులు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కుంటిగొర్ల చెన్నయ్య, పల్లెబోయిన నాగార్జున, రాజశేఖర్, నాగయ్య, మల్లయ్య, యాదయ్య, రాంబాబు, బిక్షమయ్య, వెంకటయ్య, రవి పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం



మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న జానారెడ్డి

పెద్దవూర : మండలంలోని బోనూతల గ్రామానికి చెందిన కొప్పుల మహేందర్‌రెడ్డిని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మంగళవారం సన్మానించారు. నిరుపేద రైతు కుటుంబానికి చెందిన మహేందర్ రెడ్డి మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం అభినందనీయమన్నారు. మహేందర్‌రెడ్డికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పగడాల నాగరాజు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీధర్‌నాయక్



దేవరకొండ : యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవరకొండ నియోజకవర్గానికి చెందిన కెతావత్ శ్రీధర్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి శ్రీధర్ నాయక్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

రైతులకు రుణమాఫీ చేయడంలో నిర్లక్ష్యం



మాట్లాడుతున్న జర్పుల లక్ష్మీతిర్పతి

దిండి : ఎన్నికల మెనిఫేస్టోలో పెట్టిన రైతులకు రుణమాఫీ చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్ష్మీతిర్పతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రుణమాఫీ హామీని వెంటనే నెరవేర్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆమె వెంట ఆ పార్టీ సీనియర్ నాయకులు భీముడు, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరీష్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పున్న దినేశ్, గణేశ్, జైపాల్, సాయి పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలకు స్థలాలు కరువు

- 54మైదానాలకు గాను ఆరు మాత్రమే పూర్తి, ఒకటి ప్రారంభం
- పాఠశాలల్లో ఏర్పాటుకు అంగీకరించని హెచ్ఎంలు
- స్థలాలు గుర్తించి త్వరలో ఏర్పాటు చేస్తామంటున్న అధికారులు



బట్టుగూడెంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం



పిచ్చిమొక్కలతో నిండిపోయిన క్రీడా ప్రాంగణం

పెద్దవూర : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడాకారుల్లో నైపుణ్యతను వెలికి తీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం పల్లెల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంగణాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేయాలని సర్పంచ్‌లు అధికారులను కోరారు. పాఠశాల ఆవరణలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తే గ్రామంలోని యువకులు, క్రీడాకారులు పొద్దంతా ఆటలు ఆడితే విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు ఒప్పుకోలేదు. దీంతో మండలంలోని రెండు, మూడు గ్రామాల్లో ఏర్పాటు చేసి మమా అనిపించారు. ఈ మధ్య ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకు వేసి గ్రామపంచాయతీలతో పాటు వాటి పరిధిలోని ప్రతి ఆవాస గ్రామంలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో అధికారులు ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషణ ప్రారంభించారు. కానీ ఎక్కడా ప్రభుత్వ స్థలాలు దొరకడం లేదని పేర్కొంటున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న కొద్దిపాటి స్థలంలో ఒకటి, రెండు ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయటానికి సన్నద్ధమవుతున్నారు.

ఒకటి మాత్రమే ప్రారంభం

మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా మొత్తం ఆవాస 54 గ్రామాలు ఉన్నాయి. ఇప్పటికి మండలంలోని బట్టుగూడెం గ్రామ పంచాయతీలో గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న వెంచర్‌లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని మాత్రమే ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ప్రారంభించారు. క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, ఖో-ఖో కోర్టులు, సింగిల్, డబుల్ బార్‌లు ఏర్పాటు చేశారు. గ్రామానికి దూరంగా ఉండటంతో పాటు నిర్వహణ లేక కంప చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి చెత్తాచెదారంతో నిండి పోయింది. కాగా నీమానాయక్‌తండా, పిన్నవూర గ్రామాలలో ప్రభుత్వ స్థలాలలోనూ, పోతునూరు, వెల్మగూడెం, పులిచర్ల గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేశారు. వీనిలో మట్టిని పోసి చదును చేశారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి ఆటలు ఆడిన దాఖలాలు లేవు. ప్రస్తుతం పెద్దగూడెం, కొత్తలూరు, కొత్తగూడెం, గర్నెకుంట, చలకుర్తి, పర్వేదుల, పెద్దవూర, ఈదులగూడెం, తుంగతుర్తి గ్రామాల్లోక్రీడా ప్రాంగణాలకు అంచనాలు వేశారు.

స్థలాన్ని బట్టి నిధులు

క్రీడా ప్రాంగణానికి దొరికిన స్థలాన్ని బట్టి నిధులు మంజూరు చేస్తారు. ఈ మైదానాల్లో కబడ్డీ, ఖో-ఖో, హైజంప్, లాంగ్‌జంప్, వాలీబాల్ కోర్టులు, వ్యాయామాల కోసం సింగిల్ బార్, డబుల్ బార్‌లు ఏర్పాటు చేస్తే స్థలాన్ని బట్టి రూ.2.60లక్షల నిధులు మంజూరు చేస్తారు. ఈ నిధులతో క్రీడా మైదానాల్లో మట్టిని పోసి చదును చేయడం, బోర్డులు ఏర్పాటు చేయడం, కోర్టులు వేయడం, వ్యాయామాల కోసం బార్‌లు వేయడం చేయాలి. ఎక్కడా అన్ని క్రీడలకు కావాల్సిన కోర్టులు వేయటానికి స్థలాలు దొరకడం లేదు. దీంతో ఒక్క క్రీడకు సరిపోనూ స్థలం ఉన్నా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయటానికి అధికారులు సన్నాహకాలు చేస్తున్నారు. కబడ్డీ, ఖో-ఖో కోర్టులు మాత్రమే వేస్తే నిధులు అంతగా ఉండవు. దీంతో గ్రామ పంచాయతీల పాలకులు అంతగా ఆసక్తి కనపర్చటం లేదని చర్చించుకుంటున్నారు.

స్థలాల కోసం అన్వేషిస్తున్నాం



గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషిస్తున్నాం. ఇప్పటికే తహసీల్దార్‌కు ప్రభుత్వ స్థలాలు ఏఏ గ్రామాల్లో ఎక్కడ ఉన్నాయో లెటర్ పెట్టాం. పంచాయతీ కార్యదర్శుల తోనూ సమీక్షిస్తున్నాం. 54 ఆవాస గ్రామాలకు గాను ఇప్పటివరకు ఆరు పూర్తి కాగా, మరో తొమ్మిదింటికి ప్రతిపాదనలు తయారు చేశాం. ఒక్క ఆట ఆడే స్థలం ఉన్నా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తాం. త్వరలోనే అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

– కునిరెడ్డి విజయాకుమారి, ఎంపీడీఓ, పెద్దవూర

ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ వైద్యం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



గుడిపల్లిలో పీహెచ్‌సీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుంతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ×మన ఊరు – మన ప్రభుత్వం–మన పథకాలు× కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడిపల్లి, రోళ్లకల్లు గ్రామాల్లో పాల్గొని రూ.40 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.56 కోట్లతో గుడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంస్కరణలు, పథకాలతో తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహా, సర్పంచ్‌లు శీలం శేఖర్‌రెడ్డి,అంజిరెడ్డి,లక్ష్మమ్మ, మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, కడారి శ్రీనివాస్‌యాదవ్, ఎర్ర యాదగిరి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం



బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్

త్రిపురారం : గ్రామస్థాయిలో అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని బాబుసాయి పేటలో త్రిపురారం, కుక్కడం రహదారిలో రూ. 3 కోట్ల 50లక్షలతో చేపట్టిన నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాలనలో అధికంగా నిధులు విడుదల చేస్తున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భరతీ, స్థానిక సర్పంచ్ కలగాని శ్రవన్ కుమార్, అనుముల శ్రీనివాస రెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, ఎంపీటీసీ అంబటి రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్, మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మీ, కామర్ల జానయ్య, రామ చంద్రయ్య, సాబయ్య, వెంకటాచారి, శ్రీనివాస్ మట్టయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డీఎం బొల్లెద్దు పాల్

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు కల్పిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ మిర్యాలగూడ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సాగర్ రోడ్డులో గల హనుమాన్‌పేట జంక్షన్ వద్ద నిర్వహించిన 'ప్రజల వద్దకు ఆర్టీసీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమాన్‌పేట వద్ద ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రధాన సెంటర్ వద్ద బస్సులను ఆపాలని డీఎంని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణీకుల సౌకర్యం కోసం ప్రతి కూడలి వద్ద, ప్రయాణీకులు అధికంగా ఉన్న చోట తప్పని సరిగా బస్సులు నిలుపుదల చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి చేరవేస్తామన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ బస్సులు వస్తాయన్నారు. అదే విధంగా ఆర్టీసీ ద్వారా ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఇంటి వద్దకే తక్కువ చార్జీతోనే సమాగ్రిని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ సిబ్బంది. వ్యాపారస్తులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

19న నల్లగొండలో బీసీ విద్యార్థి సింహగర్జన



సమావేశంలో మాట్లాడుతున్న జీడయ్యయాదవ్

మిర్యాలగూడ : ఈనెల 19న నల్లగొండలో 'హలో బీసీ చలో ఢిల్లీ' పేరిట నిర్వహించే బీసీ విద్యార్థి సింహ గర్జనను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్‌లో విద్యనభ్యసించే విద్యార్థులకు కాస్మోటిక్, మెస్‌చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా మరో 120బీసీ గురుకులాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సింహ గర్జనకు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హాజరవుతున్నందున బీసీ విద్యార్థులు వేలాదిగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో వీరాంజనేయులు, వెంకటేశ్వర్లుగౌడ్, రమేష్‌యాదవ్, రామరాజుయాదవ్, వెంకటేశ్వర్లు గౌడ్, సైదులుగౌడ్, గోవింద్, నరేందర్, సైదరాజు, మహేష్ పాల్గొన్నారు.

2న ఎంసీపీఐయూ జిల్లా ప్లీనం

మిర్యాలగూడ అర్బన్ : ఫిబ్రవరి 2న నిర్వహించే ఎంసీపీఐయూ జిల్లా ప్లీనంను విజయవంతం చేయాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యాద్గర్‌పల్లిలో నిర్వహించనున్న పార్టీ ప్లీనంలో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధీరావత్ మోహన్‌నాయక్, జిల్లా కార్యదర్శి మట్టయ్య, సైదమ్మ, గోపి, చంద్రకళ, విశాలాంధ్ర, కాశీ, మోహర్, ఆశీర్వాదం, వీరన్న, శేఖర్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి



మిర్యాలగూడ : కంటివెలుగు సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ చెన్నయ్య, వైద్యసిబ్బంది



నాగార్జునసాగర్ : మున్సిపాలిటీ కార్యాలయంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



హాలియా : సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19న నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో బంగారుగడ్డ కమ్యూనిటీ హాల్, బాపూజీనగర్ వడ్డెర కమ్యూనిటీ హాల్, ప్రకాశ్‌నగర్ వడ్డెర కమ్యూనిటీ హాల్‌లో చేపట్టే కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లు హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, తహసీల్దార్లు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి, మున్సిపల్ కమీషనర్ రవీందర్‌సాగర్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లిలో

వేములపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు కోఆర్డినేషన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎంపీడీఓ అజ్మీరా దేవిక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం, ఎస్ఐ శ్రీను, పీహెచ్ఎన్ పద్మ, ఏపీఎం అనూక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమం బుధవారం ప్రారంభం కానుందని పీహెచ్‌సీ వైద్యాధికారి ఉషారాణి తెలిపారు. రెండు సెంటర్లలో ఇద్దరు డాక్టర్లు, ఇద్దరుఅప్తామెట్రిస్ట్, ఇద్దరు డాటా ఎంట్రీ ఆపరేటర్లు విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమం నాలుగు రోజుల పాటు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కొనసాగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మిగతా వార్డుల్లో దాదాపు 34 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు పథకం కింద 1100 రీడింగ్ గ్లాసెస్ ఇప్పటి వరకు పీహెచ్‌సీ సెంటర్‌కు అందాయన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

హాలియా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంటి వెలుగు కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి, తహసీల్దార్ మంగ, ఎస్ఐ క్రాంతికుమార్, రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ బోసు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలో ఈ నెల 19వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ రఘు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 19న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవిదేవులపల్లి, బాల్నేపల్లి, చిట్యాల, చాంప్లాతండా, జిలకరకుంటతండా, కొత్తనందికొండ, బంగారుకుంట తండా, ముదిమాణిక్యం, మొల్కచర్ల, నడిగడ్డ, గోన్యతండ, నల్లమెట్టతండా, ఉల్సాయిపాలెం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ, సినియర్ అసిస్టెంట్ కోటేశ్వరీ పాల్గొన్నారు.

దేవరకొండ : ఈనెల 19 నుంచి దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కోరారు. మంగళవారం దేవరకొండలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 19వ తేదీ నుంచి ఒక్కో వార్డులో మూడు కేంద్రాలు ఏర్పాటు చేసి మూడు రోజుల పాటు ఆయా వార్డులో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో కంటి వెలుగు కార్యక్రమంపై వైద్యాధికారులతో కలిసి మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ఈనెల 19 నుంచి మొదలు కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నందికొండ మున్సిపాలిటీ కమీషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వైద్యసిబ్బందికి, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఏఎన్ఎమ్‌లకు అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వార్డు ఆఫీసర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

ఊట్కూర్ మొదటి సర్పంచ్ లింగయ్య మృతి

నిడమనూరు : మండలంలోని ఊట్కూర్ గ్రామానికి మొదటి సర్పంచ్‌గా పనిచేసిన తేరటిపల్లి లింగయ్య(85) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందినట్లు కటుంబ సభ్యులు తెలిపారు. 1960లో ఊట్కూర్ గ్రామ పంచాయతీగా ఏర్పడగా మొదటి సర్పంచ్‌గా తేరటిపల్లి లింగయ్య ఎన్నికయ్యాడు. అతడికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. లింగయ్య మృతిపై సర్పంచ్ నర్సింగ్ విజయ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్యగౌడ్‌లు సంతాపం వ్యక్తం చేశారు.

ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు



పెద్దవూర : రైతు సంఘం సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : రైతుసంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వేములపల్లి మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్వాయి రాంరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని, ఐద్వా మండల కార్యదర్శి చైతన్య, నాయకులు శ్రీనివాస్, ప్రణీత్‌రెడ్డి, వెంకటయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని నాయినవానికుంటలో మంగళవారం రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, బి.అన్వేశ్, శ్రీనివాస్, పరమేష్, శంకర్, పవన్, జానీ, శ్రీకాంత్, సైదులు, శివ, భిక్షం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

కొండమల్లేపల్లి : మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సరస్వతమ్మ, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎంపిడివో బాలరాజురెడ్డి, ఈవో వీరబాబు, వైద్యాధికారి ఉషారాణి, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటాలు



మాట్లాడుతున్న ఏడుకొండలు

మిర్యాలగూడ టౌన్ : 28ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటాలను నిర్వహించనున్నట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 19న చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించనున్న ఉమ్మడి నల్ల గొండ జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీతో పాటు అనుబంధ సంఘాల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 6న బెంగళూరు నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం శీతాకాల సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై బిల్లును పెట్టి ఆమోదించాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ మండల ఇన్‌చార్జ్ నాగరాజు, ముదుపు శ్రీనివాస్, ప్రసాద్, ఎల్లన్న, మేకల పవన్‌కళ్యాణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని మహజన సోషలిస్ట్ పార్టీ సాగర్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల కన్వీనర్ మహేష్, నాగరాజు, శివ, భాను, బాబు, శ్రీనివాస్, సైదులు, శ్రీను, లక్ష్మయ్య, రామ, తదితరులు పాల్గొన్నారు.

బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న బంధువులు, నాయకులు

దేవరకొండ : పెద్దఅడిశర్లపల్లి మండలంలో అనుమానస్పదంగా మృతిచెందిన మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు, వివిధ పార్టీల నాయకులు మంగళవారం రాత్రి పట్టణ కేంద్రంలో దేవరకొండ-కొండమల్లేపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మృతురాలి బంధువులు మాట్లాడుతూ బాలికపై అఘాయిత్యానికి పాల్పడి మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారకో విషయం తెలుసుకున్న దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్‌రావు ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ రాస్తారోకోతో ప్రధాన రహదారిపై కొద్దిసేపు రాకపోకలు స్థంభించాయి.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

హాలియా : మున్సిపాలిటీకి పన్ను చెల్లించకుండా ఇబ్రహీంపేటలో నడుపుతున్న వాటర్ ప్లాంట్‌ను వెంటనే స్వాధీనం చేసుకోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరుతూ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్, తలారి శంకర్‌లు మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ కందిమల్ల వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇబ్రహీంపేట గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు 2011లో పంచాయతీ నిధులతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు ఇబ్రహీంపేట గ్రామం హాలియా మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చిన వాటర్ ప్లాంట్ నిర్వాహకులు మాత్రం మున్సిపాలిటీకి పన్ను చెల్లించకుండా నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు.

ఓటమి.. గెలుపునకు నాంది

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఓటమి గెలుపునకు నాంది కావాలని, ఓడిపోయినంతమాత్రానా నిరుత్సాహపడకుండా గెలుపుకోసం కృషి చేయాలని వైఎస్సార్‌టీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమావత్ స్వామినాయక్ అన్నారు. మండలంలోని సఫావత్‌తండాలో గణేశ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన మంగళవారం బహుమతులు అందించి మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని రంగుండ్ల జట్టు రూ.25వేలు, ద్వితీయ బహుమతిని సఫావత్‌తండా జట్టు రూ.15వేలు, తృతీయ బహుమతి నాయకునితండా రూ.10వేలు గెలుచు కున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, సర్పంచ్ మునినాయక్, ఉప సర్పంచ్ ముని, బాణావత్ రంగానాయక్, హనుమా, రంగాచౌహాన్, సైదాచారి, జమ్లా నాయక్, నవీన్, రవి, పూల, చందు, స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.